ముఖ్యమంత్రీ.. చెత్త పనులు మానుకో 12

https://prajamalupu.com
RNI No. TELTEL/2018/76438

# ప్రజా మలుపు

తెలుగు ప్రజల గళం
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు దినపత్రిక

దేశ రాజధానిని ముంచెత్తిన భారీ వర్షం..12

మేడ్చల్-మల్కాజ్‌గిరి (రంగారెడ్డి) | సంపుటి : 17 | సంచిక : 24 | పేజీలు : 12 | సెప్టెంబర్ శనివారం 5 2026 | వెల రూ. 1.00/-

MEDCHAL - MALKAJGIRI (RANGA REDDY) | VOL:17 | ISSUEE:24 | PAGES:12 | SATURDAY SEPTEMBER 5 2026 | Rs. 1:00

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**కొడంగల్ నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**మద్దూరులో డిగ్రీ కళాశాల పనుల పరిశీలన**

**హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో పనులను త్వరగా పూర్తి చేయాలి**

**నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతలపై చొరవ తీసుకోవాలని సూచన**



**కొడంగల్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. సమీక్షించారు. హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో పనులను వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పనులపై కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఆ ప్రాజెక్టుకు సరిపడా నిధులు కేటాయి స్తామని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా నారాయణపేట జిల్లా మద్దూరుకు వెళ్లి... ఆ తర్వాత దౌల్తాబాద్ మండలం, దుద్యాల మండలంలోని హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ కు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పుష్పగుచ్చం అందించి, స్వాగతం పలికారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని సీఎం పరిశీలించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ.. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ వైద్య, వెటర్నరీ, నర్సింగ్, ఫిజియో థెరపీ, పారామెడికల్, ఇంజినీరింగ్ కాలేజీ, 430 పడకల ఆస్పత్రితోపాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ భవనాలు, హాస్టళ్ల భవన సముదాయాలను పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్‌లో జరిగే అన్ని నిర్మాణాల విషయంలోనూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సీఎం అధికారులకు సూచించారు. నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాల విషయాల్లో ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల సమయంలో నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్‌ను ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్‌స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

(మిగతా 3వ పేజీలో..)

## బలపడుతున్న 'ఎల్ నినో':ముంచుకొస్తున్న ముప్పు!

**వర్షాలు తగ్గి, పెరగనున్న ఎండ తీవ్రత**

**ఫిబ్రవరి 2027 వరకూ ప్రభావం ఉండే ఛాన్స్ : డబ్ల్యూఎంఓ హెచ్చరిక**

**గోధుమ దిగుబడులపై తీవ్ర ఆందోళన**

న్యూఢిల్లీ :

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రరూపం దాల్చనున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో పరిస్థితులు రాబోయే రోజుల్లో మానవాళిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) హెచ్చరించింది. ఈ పరిస్థితులు ఫిబ్రవరి 2027 వరకు కొనసాగే అవకాశం ఉందని స్పష్టం (మిగతా 3వ పేజీలో..)




## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం సక్సెస్

**అడ్వాన్స్‌డ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్-05 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో**

**జియో సింక్రనస్ ప్లాట్‌ఫామ్‌లో మొట్టమొదటి ఉపగ్రహం ఇదే**

**సూళ్లురుపేట, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ- ఎఫ్ 17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం ఈఓఎస్-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. (మిగతా 3వ పేజీలో..)

## లండన్ పర్యటనకు తమిళనాడు సీఎం విజయ్

చెన్నై : తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సీఎం విజయ్ తొలిసారిగా విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రానికి భారీగా పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సెప్టెంబర్ 10 నుంచి 16 వరకు బ్రిటన్‌లో జరిగే పారిశ్రామికవేత్తల సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఈ అధికారిక పర్యటనలో ఆయన తన భార్య సంగీత, కుమార్తె దివ్యలను కలవనున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు, నటి త్రిష కూడా అదే సమయంలో యూరప్‌లో షూటింగ్ నిమిత్తం ఉండటంతో వారిద్దరి కలయికపై కూడా చర్చ జరుగుతోంది.



## ఈనెల 6న బీఆర్ఎస్ఎల్పీ సమావేశం

**ఎర్రవెల్లిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఉమ్మడి భేటీలో పాల్గొననున్న కేసీఆర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



సోమవారం నుంచి అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ఎల్పీ సమావేశం ఆదివారం నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత కె చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనం అనంతరం రెండు గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనుందని ఆ పార్టీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ (మిగతా 3వ పేజీలో..)

## నీటిపంపకాల్లో కుదరని ఏకాభిప్రాయం

**మరోసారి వాయిదాపడిన కృష్ణా బోర్డు సమావేశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

కృష్ణాబోర్డు పరిధిలో నీటి పంపకాల విషయంలో శుక్రవారం జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఈఎన్సీల సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ పూర్తి స్థాయిలో నిర్వహించి నీటి వాటాల విషయంలో నిర్ణయం తీసుకోవాలని బోర్డు అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశానికి కేఆర్ఎంబీ చైర్మెన్ సుబ్రాంగ్‌స్ బిస్వాస్ అధ్యక్షత వహించగా, సభ్య కార్యదర్శి సతీష్‌కుమార్ కంబోజ్ పాల్గొన్నారు.

50 శాతం వాటా

(మిగతా 3వ పేజీలో..)




## ముంపు సమస్యపై సీఎం నేతృత్వంలో కేంద్ర పెద్దలను కలుస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు**

**భద్రాచలం ఆలయ నిర్మాణ పనులపై అసంతృప్తి**

**నాణ్యత పాటించాలని సూచన**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

గతంలో పదేండ్లు పరిపాలించిన బీఆర్ఎస్ వైఫల్యంతోనే మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం (మిగతా 3వ పేజీలో..)



జనరల్ న్యూస్
ప్రజా మలుపు
తెలుగు ప్రజల గళం
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోవిఫలం :బిఆర్ఎస్ నేతలు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు)**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో అన్ని రంగాలలోవిఫలమైందని బిఆర్ఎస్ నాయకులు పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,గయాజ్, తుమ్మల ఫణి కుమార్ అన్నారు.1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో 8 తేదీ వరకు నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో మహిళల వంట వార్పు, భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నూనె రవి, అలీం, అరుణ్,కిట్టు, నాగభూషణంతదితరులు పాల్గొన్నారు.

## "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలీసు ఉన్నతాధికారుల మర్యాదపూర్వక కలయిక"

**పరిగి, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు) :**







వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.చార్మినార్ జోన్ డీఐజీ శ్రీమతి చందన దీప్తి, ఐపీఎస్, వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి పోలీసు శాఖ తరఫున ఘన స్వాగతం పలికారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించారు. పర్యటన ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది.

## "హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం"



**పరిగి, సెప్టెంబర్ 4 ( ప్రజా మలుపు):**

కొడంగల్ నియోజకవర్గం లోని హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో కొనసాగుతున్న నిర్మాణ పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం.. నిర్మాణాల్లో నాణ్యత, సమన్వయం, భవిష్యత్ అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ, పారామెడికల్ కాలేజీలు, 430 పడకల ఆస్పత్రితో కూడిన ఈ ఎడ్యుకేషన్ హబ్‌ను అత్యుత్తమ ప్రమాణాలతో తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టేలా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచాలని సీఎం సూచించారు. సేకరించిన నీటిని ల్యాండ్‌స్కేపింగ్ అవసరాలకు వినియోగించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. "నాణ్యమైన విద్య.. మెరుగైన వైద్యం.. భవిష్యత్ తరాలకు బలమైన అవకాశాలు" కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.



# "అభివృద్ధి"పై బహిరంగ చర్చకు సిద్ధం.. మీరు సిద్ధమా..? : ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సవాల్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు)**



ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వంపనిచేస్తుందని, చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం అని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ బిఆర్ఎస్ నాయకులకు సవాల్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్సీ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పథకాలపై నల్గొండ క్లాక్ టవర్, మిర్యాలగూడ రాజీవ్ చౌక్ వద్ద గాని బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. సాగర్ ఎడమ కాలువ ద్వారా 6000 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసిన సమయంలో రైతు ధర్నా పెట్టి అబద్ధాలు ప్రచారం చేయడం తగదన్నారు. అబద్ధాలు మాట్లాడడంలో కేటీఆర్ దిట్ట అని, కేటీఆర్ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. రాహుల్ డిక్లరేషన్ అమలు చేశామని, 21 వేల కోట్లు ఒకేసారి రైతుబంధు అమలు చేశామన్నారు. ఎల్.నీ.నో వల్ల వర్షాలు పడవని, పంటలను కాపాడేందుకు నీరు విడుదల చేశామన్నారు. దోచుకోవడం, దాచుకోవడం కెసిఆర్, కేటీఆర్ కు తెలుసు అని, 17వేల కోట్ల అవినీతి సొమ్ము బిఆర్ఎస్ పార్టీ డిపాజిట్ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా చిత్తశుద్ధిగా పనిచేస్తుందన్నారు. బి ఆర్ఎస్ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, 10 సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని వారు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. వీర్ల పాలెం విద్యుత్ పవర్ ప్లాంట్ లో టిఆర్ఎస్ నాయకులు అవినీతి పాల్పడినారు అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ ప్లాంట్ లో ఉద్యోగ అవకాశాలను కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచిందన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో జరిగిన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అవాకులు, చవాకులు కేటీఆర్ పలికారని, ఏ ఒక్కరు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. నిరంతరం రైతు, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో 25 వ వార్డు కౌన్సిలర్ మనోజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, ఆవుల బకారెడ్డి, కిరణ్, వెంకన్న, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, వైస్ మాజీ వైస్ ఎంపీపీ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జనార్ధన్, దాస్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

## సంస్కృతిని ప్రతిబింబించేవే పండుగలు









**హాజరైన ఎమ్మెల్యే లు నవీన్ యాదవ్, బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మాజీ ఎమ్మెల్యేలు**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు)**

యాదవ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ యాదవ సంఘం భవనంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పంచమా వార్షికోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగాకార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ లు మాట్లాడు తూపండుగలుసాంప్రదాయానికి ప్రతీక అని శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ఘనత భవిష్యత్ తరాలకు తెలియ జేయవలసిన బాధ్యత నేటి తరం మీద ఉన్నదని, ఉట్లు కొట్టే కార్యక్రమంలో కుండ చీకటికి ప్రతీక అయితే అందులో వేసే నెయ్యి, వెన్న, పాలు, పెరుగు వెలుగుకు జ్ఞానానికి ప్రతీక అని దిగంతాల చీకటి నుండి యుగాంతల వెలుగులోకితీసుకురావడమేఉట్లుకొట్టేసాంప్రదాయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ యాదవులు శ్రీకృష్ణుని యొక్క వారసులుగా ధర్మ పరిరక్షణకు దుష్ట శిక్షణకు కట్టుబడి ఉంటారన్నారు.ఈకార్యక్రమంలో నిర్వాహకులు గుడిపాటి కోటయ్య యాదవ్, కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్, పగిడి రామలింగయ్య కట్టబోయిన రామలింగయ్య, యాదవ్, కౌన్సిలర్లు మలగం రమేష్, గంగుల బిక్షం పుట్టపాక శ్రీనివాస్ పొదిల నిక్షిత్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, గాలం వెంకన్న చిమట మదార్ , పొదిల వెంకన్న, వార్త లక్ష్మణ్ నడ్డి శివకృష్ణ, జొన్నలగడ్డ సాయి, రమాదేవి వెంకట్, మహేష్ యాదవ్, జడ రాములు, చిర్ర మల్లయ్య డొంకల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గుడిపాటి లలిత, నాగేంద్ర, మంగ, వివేక్ , తదితరులు పాల్గొన్నారు.

## సరైన ఆధారాలు సమర్పించాలి : తహసిల్దార్ శ్రీనివాస్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు)**

నోటీసులు వచ్చిన ఓటరు సరైన ఆధారాలు సమర్పించాలని మిర్యాలగూడతహసిల్దార్ శ్రీనివాస్ కోరారు. శుక్రవారంమిర్యాలగూడ పట్టణంలోని 46, 47 వార్డుల సర్ నోటీస్ హియరింగ్ ప్రత్యేక క్యాంపు తాసిల్దార్ తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకుఅనుగుణంగా అనుమతించిన పత్రాలలో ఏదైనా ఒకటినిసమర్పించాలన్నారు. ఈకార్యక్రమంలోమిర్యాలగూడ 47 వ వార్డ్ కౌన్సిలర్ ఫరూక్ మొహమ్మద్,46 కౌన్సిలర్ బంటు శ్రీనివాస్, బిఎల్ఓలు కవిత, శ్రీదేవి, యాదమ్మ, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సతీష్, శ్రీరాములు, తోపాటు మోయిజ్, ముజీబ్, కార్తీక్, సాయి, పర్వేజ్, మునీర్, తదితరులుపాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్ష**

నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత సమీక్షా సమావేశంలో సీఎం సూచనలకు అనుగుణంగా మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి పంప్ హౌస్ ల పనులను ముందుకు తీసుకెళుతున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫేజ్-2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలిచి, ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు ప్రతి సంవత్సరానికి అవసరమైన బడ్జెట్‌కు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫేజ్-1 పనులను డిసెంబర్ 2027 నాటికి, ఫేజ్-2 పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. శుక్రవారం రాత్రి కొడంగల్‌లోనే సీఎం బస చేయనున్నారు. శనివారం కూడా కొడంగల్‌లో సీఎం పర్యటన కొనసాగనుంది. ఈ సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్దూరులో అభివృద్ధి పనుల పరిశీలన

నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల



కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం, నిర్మాణ విస్తీర్ణం, తరగతి గదులు, ప్రయోగశాలలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. ?రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్వీ- ఎఫ్ 17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న ఈఓఎస్-05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది.పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. అంతేకాక సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. ? అయితే వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదు చేయలేక పోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16 ఉపగ్రహాలతో ప్రయోగించిన పీఎస్ఎల్వీ- సీ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేక పోయింది. 2025 మే నెలలో చేసిన పీఎస్ఎల్వీ- సీ61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు.

**ఈ ఆర్థిక సంవత్సరంలోనే తొలి మానవరహిత మిషన్**

మరోవైపు ప్రతిష్టాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇస్రో చైర్మెన్ వి. నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఇస్రో చైర్మెన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రోనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు.?"ఈ ఏడాది మేం మరో 6 ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ఎన్‌వీఎస్-03 నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగాన్ని కూడా చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనితోపాటు ఇదే క్యాలెండర్ సంవత్సరంలో గగన్‌యాన్ మానవరహిత వాహకనౌక ప్రయోగాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 6 ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం." ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# నీటిపంపకాల్లో కుదరని ఏకాభిప్రాయం

(మొదటి పేజీ తరువాయి)

అడిగాం : తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు

బోర్డు సమావేశానికి హాజరైన తెలంగాణ ఈఎన్సీ రమేష్ బాబు మాట్లాడుతూ తాగు నీటిపై త్రిసభ్య కమిటీ సమావేశంలో చర్చ జరిగిందని వివరించారు. ఎల్ నినో ఉన్నందున తాగునీటి కోసం చేరో 50శాతం వాటా తీసుకోవాలని తెలంగాణ కోరగా, ఏపీ పాత పద్ధతిన 66:34 వాటా లెక్కన పంపిణీ చేయాలని డిమాండ్ చేసిందని వెల్లడించారు. 66:34 నిష్పత్తి డిమాండ్ ను మూడేండ్లుగా తాము అంగీకరించడం లేదని తెలిపారు. ఇప్పటికే పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ నిబంధ నలకు విరుద్ధంగా నీళ్లను తీసుకు పోతున్నదని విమర్శించారు. తాజాగా ఇప్పుడు వెలిగొండ నుంచి కూడా నీరు తీసుకోవడాన్ని ప్రశ్నిం చారు. వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. మొత్తం గా తెలంగాణ 200 టీఎం సీలు, ఏపీ 100 టీఎంసీలను అడిగిందని అన్నారు. ఈ నెల నాలు గో వారంలో జరిగే బోర్డు సమావేశంలో పూర్తి స్థాయిలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.

అవసరం లేకున్నా శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి : ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి

సమావేశానికి వచ్చిన ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి మాట్లా డుతూ త్రిసభ్య కమిటీ సమావే శంలో ఏకాభిప్రాయం కుదరలే దన్నారు. 66:34 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణకు నీటి విడుదల ఉత్తర్వులు ఇవ్వాలని కోరామని తెలిపారు. ఎల్ నినో ఉన్నందున తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో ఇవ్వాలని తెలంగాణ కోరిందనీ, వచ్చే ఆగస్టు వరకు 104 టీఎంసీలు కావాలని కోరామని వివరించారు. తెలంగాణ 200 టీఎంసీలు కావాలని కోరిందనీ, ఆ ప్రతిపాదన సహేతుకం కాదని తాము చెప్పామని అన్నారు. తెలంగాణ అవసరం లేకున్నా శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నదని ఆరోపించారు. తమ వాటా నుంచే పోతిరెడ్డి పాడు, వెలిగొం డ ద్వారా నీరు తీసుకుంటున్నామనీ, ఎవరి వాటా అడగడం లేదని తెలిపారు. రాయలసీమతో పాటు మార్కాపురం, పల్నాడు, ఇతర జిల్లాలకు తాగునీటి అవసరాల కోసం నీరు ఇవ్వాల్సి ఉందన్నారు.

తాగునీటికే ప్రాధాన్యం పలు సూచనలు చేసిన బోర్డు

కృష్ణా బోర్డు సమావేశాన్ని వాయిదా వేస్తూ అధికారులు తెలుగు రాష్ట్రాలకు పలు సూచనలు చేశారు. విద్యుత్ ఉత్పత్తి కోసమే జలాశ యాల నుంచి నీటిని కిందకు విడు దల చేయడం సరికాదని చెప్పారు. అలాగే పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను సైతం నియంత్రించాలని సూచించారు. రెండు రాష్ట్రాల తాగు నీటి అవసరాలను మాత్రమే పరిగణ న లోకి తీసుకోవాలని ఆదేశించింది. ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువ గా ఉన్న నేపథ్యంలో పొదుపుగా వాడుకోవాలని చెప్పింది. కష్టకాలం లో తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాల ని విభజన చట్టం చెబుతున్నదని బోర్డు గుర్తుచేసింది.

# బలపడుతున్న 'ఎల్ నినో':ముంచుకొస్తున్న ముప్పు!

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. భారత్‌లో వర్షాలు తగ్గి ఎండ తీవ్రత ఊహించని రీతిలో పెరిగే ప్రమాదం ఉందని వాతావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పడిపోతున్న వర్షపాతం.. పెరుగుతున్న సెగ**

సాధారణంగా ఎల్ నినో ప్రభావం ఉన్న సంవత్సరాల్లో రుతుపవనాలు బలహీనపడటం ఆనవాయితీగా వస్తోంది. ఆగస్టు నెలలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే 16 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అంతేకాకుండా 1901 నుంచి ఇప్పటివరకు ఎన్నడూ లేనంత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సెప్టెంబరులోనూ సాధారణ సగటులో 91 శాతం కంటే తక్కువ వర్షపాతమే నమోదయ్యే సూచనలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసింది. రబీపై తీవ్ర ప్రభావం వర్షాకాలమే కాకుండా శీతాకాలంపైనా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో చలికాలపు రోజుల సంఖ్య క్రమంగా తగ్గుతోందని 'క్లైమేట్ ట్రెండ్స్' సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. ఉత్తర భారతంలో ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరుగుతున్నాయి. పంట చేతికొచ్చే దశలో వీచే వేడిగాలుల వల్ల రబీలో కీలకమైన గోధుమ దిగుబడి భారీగా పడిపోయే ముప్పు పొంచివుంది. ఇది దేశ ఆహార భద్రతపై ప్రభావం చూపే అవకాశముంది.

**ముందస్తు చర్యలు తప్పనిసరి**

ఎల్ నినో దీర్ఘకాలం కొనసాగే పరిస్థితులు కనిపిస్తున్న నేపథ్యంలో రైతాంగం, ప్రభుత్వం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి నిల్వల సమర్థ నిర్వహణ, వేడిని తట్టుకునే విత్తనాల వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు.

**2027 వరకు ఎలినినో ప్రభావం కొనసాగవచ్చు : డబ్ల్యూఎంఓ హెచ్చరిక**

ఎల్నినో మరింత బలపడి 2026 చివరి నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంఓ) తెలిపింది. అయితే, దాని వాతావరణ ప్రభావాలు 2027లోకి కూడా కొనసాగే అవకాశం ఉందని హెచ్చరించింది. పసిఫిక్ సముద్ర జలాలు అసాధారణంగా వేడెక్కడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని డబ్ల్యూఎంఓ పేర్కొంది. ఎల్నినో బలపడితే ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు, గాలుల సరళిలో మార్పులు సంభవించే అవకాశం ఉంటుంది.

# ఈనెల 6న బీఆర్ఎస్ఎల్పీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారని పేర్కొంది. తాజా రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన, ఇచ్చిన హామీల అమలు, వైఫల్యాలు, 22ఏ పరిధిలోని నిషేధిత భూములు, 97 జీవో వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థుల ఆందోళన, కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం, ఏపీ జలదోపిడీ వంటి అంశాలపై చర్చించనున్నారు. అసెంబ్లీ, శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహం, లేవనెత్తిన అంశాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు.

## ముంపు సమస్యపై సీఎం నేతృత్వంలో కేంద్ర పెద్దలను కలుస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్లక్ష్య వైఖరి వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా.. భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సీడబ్ల్యూసి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోలేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని, తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి, పోలవరం వరద ముప్పు తీవ్రతను వివరించి, పునః పరిశీలించాలని కోరతామని చెప్పారు.

భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి

భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి ఆలయ పునః నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆలయ నిర్మాణ పనుల్లో ప్రతి రోజూ మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24 గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల్లో అలసత్వం వహించొద్దని చెప్పారు. దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు. అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత కచ్చితంగా ఉండాలని, మేలిమి కలిగిన వాటిని ఉపయోగించాలని సిబ్బందికి సూచించారు. పనులు దగ్గరుండి చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు. ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి, అనుమతి తీసుకొని తక్షణమే మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణమూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
ప్రజా మలుపు
తెలుగు ప్రజల గళం
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ పార్టీ బీసీ, మహిళా వ్యతిరేక పార్టీ అని నిరూపించుకుంది - మాజీ సర్పంచ్లు గణేశ్, రాగజ్యోతి

**మేడ్చల్, సెప్టెంబర్ 04, (ప్రజా మలుపు) :**



కాంగ్రెస్ పార్టీ మరొకసారి బీసీ, మహిళా వ్యతిరేక పార్టీ అని నిరూపించుకుందని మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి డివిజన్ మునీరాబాద్ గ్రామ మాజీ సర్పంచ్లు గణేష్ నేత చిట్టి మిల్ల, రాగజ్యోతి ఆరోపించారు. ఒక బీసీ మహిళా బిడ్డని కూడా చూడకుండా కొండా సురేఖను అత్యంత దారుణంగా క్యాబినెట్ ర్యాంకు నుంచి బర్తరప్ చేయడం దుర్మార్గమైన చర్యని వారు దుయ్యబట్టారు. మంత్రి కూతురు ఏదో మాట్లాడిందని తల్లిని శిక్షించడం దారుణమైన చర్య అని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై అనేక మాటలు మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూర్పు జయప్రకాశ్ రెడ్డిలపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా కేవలం కూతురేదో మాట్లాడిందని కొండా సురేఖని మంత్రి వర్గం నుండి బర్తరప్ చేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణాల పార్టీగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని వచ్చే ఎన్నికల్లో బీసీలు, మహిళలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పద్మశాలీల ఆడబిడ్డను అవమానించిన కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు లేకుండా పోతుందని కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పద్మశాలిలమంతా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునీరాబాద్ మాజీ ఉపసర్పంచ్ గుండ్రోల్ల నర్సింగరావు, మునీరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కైరం కొండ సత్యనారాయణ నేత, గుర్రం దేవేందర్ నేత, కైరం కొండ నరేందర్ నేత, గుర్రం జనార్ధన్ నేత, కైరం కొండ రవీందర్ నేత, చిట్టిమిల్ల అరుణ నేత, చిట్టిమిల్ల భవాని నేత తదితరులు పాల్గొన్నారు.

## సెరినిటీ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**కీసర, సెప్టెంబర్04,(ప్రజా మలుపు)**




నాగారం సెరినిటీ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీమహావిష్ణువు దశావతారాలలో ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణ భగవానుడు జన్మించిన దినాన్ని ఈ పండుగగా జరుపుకుంటారని నాగారం సెరినిటీ పాఠశాల ముఖ్య కార్యదర్శీ నోముల వసంత రెడ్డి పేర్కొన్నారు. కంసుడి చెరసాలలో దేవకీ-వసుదేవులకు అష్టమి తిథి అర్ధరాత్రి వేళ శ్రీకృష్ణుడు జన్మించాడు. శ్రీకృష్ణుడు దేవకి-వసుదేవులకు 8 వ సంతానం గా, శ్రావణ మాసములో కృష్ణ పక్షం లోఅష్టమి తిథి రోజున జన్మించాడని తెలిపారు.నాగారం సెరీనిటీ పాఠశాల లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. చిన్నారులు రాధా కృష్ణల వేషధారణ లో అలరించారు. చిన్ని కృష్ణుడి పాటలు పాడి ఆడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కీసర, సెప్టెంబర్04,(ప్రజా మలుపు)**

శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వారికి వెన్న, నెయ్యి, పాలు, పెరుగు, బెల్లం, అటుకులు, శనగపప్పు వంటి ప్రసాదాలను చేసి శ్రీకృష్ణుడికి నైవేద్యంగా సమర్పించడం జరిగింది. భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా స్వామివారికి ఊంజల సేవ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి, భక్తులు పాల్గొన్నారు.



# వంటా వార్పు హోరెత్తించిన బీఆర్ఎస్ శ్రేణులు.. అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం









**మిర్యాలగూడ సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు)**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలు అమలు చేయడంలో ప్రభుత్వంవిఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారంమిర్యాలగూడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంట వార్పు చేసిన మహిళలు, బాకీ కార్డుల ఫ్లెక్సీతో పట్టణంలోని సాగర్ రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సి ఎం సి కోటి రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనినాదాలు చేశారు.ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి అని, హామీలు నెరవేర్చాలి ప్రజలకు న్యాయం చేయాలి అంటూ నినాదాలతో సాగర్ రోడ్డును హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహ రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి,అన్నబీమోజు నాగార్జునచారి,ఎండి.యూసుఫ్, పెండ్యాల పద్మావతి, కుర్ర చైతన్య, షహనాజ్ బేగం, ధూళిపాల కళావతి, కోదాటి రమ, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్రం ఉమా, గడ్డం దీపిక, గుడిసె జానకమ్మ, లావూరి అరుణ, సందేశ్ రజిని, జనపాల సునీత, పద్మశెట్టి లక్ష్మి, తీరంశెట్టి సీత, రేబిల్లి శ్రీజ, నూనె మమత, బంటు కాత్యాయని, నక్క సంధ్య, బల్లెం దేవకమ్మ, కమటాలస్వరూప,ఎండి.ఇలియాస్ ఖాన్,ఎండి.మగ్దుం పాషా,ఎండి.మాజీద్, ఎండి.షోయబ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్,అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ యాదవ్, షోయబ్, గుడిసె దుర్గాప్రసాద్, తుమ్మల ఫణి, బీఆర్ఎస్ వార్డు ఇంచార్జ్ లు రాంబాబు నాయక్, గయాస్, మస్తాన్, అలీమ్, మహిళలు, వృద్ధులు, వికలాంగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# “మద్దూరులో నిర్మాణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి”









**పరిగి, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు):**

పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం కొనుగోలు చేసిన భూమి నేడు పేద పిల్లల భవిష్యత్తుకు పునాదిగా మారడం ఎంతో సంతృప్తినిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు.మద్దూరులో నిర్మాణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు అందేలా పాఠశాల నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ప్రజా అవసరాల కోసం భూములు అందించిన రైతుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.“నాడు ప్రజల కోసం వేసిన అడుగు.. నేడు పేద పిల్లల భవిష్యత్తుకు బాటగా మారడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది” అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాల కోసం భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పేద విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంట వార్పుతో నిరసన






**మేడ్చల్, సెప్టెంబర్ 04, (ప్రజా మలుపు) :**




కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వంట వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ వద్ద వంట వార్పు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్', 'వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్లి ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 80 సార్లు ఢిల్లీకి వెళ్లారని పేర్కొన్నారు. 22ఏ అంశంతో రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వారు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అకిటి నవీన్ రెడ్డి, శానాల విష్ణుచారి, మండల ఈశ్వరయ్య, వెంకటేశ్, మెరుగు మోహన్ రెడ్డి, రవి కుమార్, చారి, శానాల రవి, రాఘవేందర్, నర్సింగ్ గౌడ్, నాగరాజ్, ఖమ్రు, వసంత, శారద, పద్మ, వై. శారద, వరలక్ష్మి, శైలేందర్ వంజరి, తుడుం గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

# కీసర నవోదయలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు





**కీసర, సెప్టెంబర్04,(ప్రజా మలుపు)**

శ్రీకృష్ణ తత్వం -- మానవాళికి మార్గదర్శక సందేశం పై 7 వ తరగతి విద్యార్థిని శిరిని అద్భుత ప్రసంగాన్ని అందించింది. శ్రీకృష్ణుని జీవితం, బోధనలు మానవాళికి నేటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని ఆధ్యాత్మికవేత్తలు పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు కేవలం దైవస్వరూపుడే కాకుండా, ధర్మం, కర్తవ్యం, న్యాయం, సమత్వం వంటి విలువలను మానవ జీవితానికి అందించిన మహనీయుడని వారు తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన సందేశం ఆయన తత్వానికి ప్రధాన ఆధారం. "కర్మ చేయాలి, ఫలితంపై అనవసరమైన ఆసక్తి చూపకూడదు" అనే కర్మయోగ సిద్ధాంతం ప్రతి ఒక్కరికీ జీవితంలో ధైర్యాన్ని, బాధ్యతను నేర్పుతుంది. కష్టాలు ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా, ధర్మబద్ధమైన మార్గంలో ముందుకు సాగాలని శ్రీకృష్ణ తత్వం సూచిస్తుంది. సుఖదుఃఖాలు, విజయాపజయాలను సమానంగా స్వీకరించడం, మనస్సును నియంత్రించుకోవడం, సత్యం మరియు ధర్మాన్ని కాపాడటం ఆయన బోధనల్లోని ముఖ్యాంశాలు. ప్రేమ, స్నేహం, కరుణ, సేవాభావం కూడా శ్రీకృష్ణుని వ్యక్తిత్వంలో ప్రధానంగా కనిపిస్తాయి. ప్రస్తుత సమాజంలో ఒత్తిళ్లు, పోటీలు, అనిశ్చిత పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో శ్రీకృష్ణుని తత్వం యువతకు ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. ధర్మాన్ని ఆచరించడం, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, ఫలితాలను సమభావంతో స్వీకరించడం ద్వారా ప్రశాంతమైన, విలువలతో కూడిన జీవితాన్ని గడపవచ్చని కీసర నవోదయ ప్రధానాచార్యులు కె .మాధవరావు వారి ఉపన్యాసంలో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై ఎల్లంపేట మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంట వార్పు



**మేడ్చల్, సెప్టెంబర్ 04, (ప్రజా మలుపు) :**



కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై మేడ్చల్ మండలం ఎల్లంపేట మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వంట వార్పు కార్యక్రమం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వీర్లపల్లి రాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో వంట వార్పుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్', 'వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీదేవి రమేశ్, రాజమల్లారెడ్డిలు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్లి ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు. అలవి కాని హామీలతో అరచేతిలో స్వర్గం చూపించి ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 80 సార్లు ఢిల్లీకి వెళ్లారని పేర్కొన్నారు. 22ఏ అంశంతో రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని వారు వ్యాఖ్యానించారు. అవినీతి రాజ్యమేలుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సద్ది సురేశ్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్, శేఖర్, సద్ది నిశితా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేశ్, నాయకులు యూనిస్ పాషా, సంజీవ, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా 32 ఏళ్లుగా సేవ

**శామీర్ పేట, సెప్టెంబర్ 4( ప్రజా మలుపు) :**




విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా 32 ఏళ్లుగా సేవలందిస్తున్న శామీర్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయుడు ఇ. మురళీధర్ గౌడ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఆయన అవార్డు అందుకోనున్నారు. డిజిటల్ విద్యపై అధ్యయనం చేస్తూ వినూత్న పద్ధతుల్లో బోధన చేయడంతోపాటు సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సేవలందిస్తున్నారు. సైన్స్, హరితహారం, లీప్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తున్నారు. సీఎస్ఆర్ సహకారంతో పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, ఆదర్శ తరగతి గదులు, డెస్కులు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు కల్పించడంలో కీలకంగా వ్యవహరించారు. దోమ, పరిగి, ఘట్‌కేసర్, శామీర్‌పేట ప్రాంతాల్లోని విద్యార్థులకు సేవలందించిన ఆయన వచ్చే ఏడాది పదవీ విరమణ చేయనున్నారు.

## విద్యుత్‌షాక్‌తో కాకి మృతి.. చుట్టూ చేరిన తోటి కాకులు

**రాయికల్, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు):**




రాయికల్ పట్టణంలోని వివేకవర్ధిని పాఠశాల సమీపంలో శుక్రవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభంపై వాలిన ఓ కాకికి విద్యుత్‌షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన కాకిని చూసిన తోటి కాకులు గుంపులుగా అక్కడికి చేరుకున్నాయి. కావ్.. కావ్.. అంటూ అరుస్తూ చాలాసేపు ఆ ప్రాంతాన్ని వీడకుండా మృతిచెందిన కాకి చుట్టూ తిరుగుతూ ఉండటం చూపరులను కలచివేసింది. మూగజీవాల్లోనూ ఇంతటి అనుబంధం ఉంటుందా అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సమీపంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు, పాదచారులు ఆందోళనకు గురయ్యారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, తీగలను పరిశీలించి లోపాలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

జనరల్ న్యూస్
ప్రజా మలుపు
తెలుగు ప్రజల గళం
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు దినపత్రిక

## తండా నుంచి ఉస్మానియా మెడికల్ కాలేజీకి.. అక్షరకు ఎంబీబీఎస్ సీటు

**రాయికల్, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు):**






రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ లోక్య నాయక్ తండాలో పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవల విడుదలైన నీట్--2026 కౌన్సెలింగ్ ఫలితాల్లో తండాకు చెందిన విద్యార్థిని భూక్యా అక్షర హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి సత్తా చాటారు.గిరిజన ప్రాంతానికి చెందిన అక్షర చిన్ననాటి నుంచే డాక్టర్ కావాలనే లక్ష్యంతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించారు. నీట్ పరీక్షలో 499 మార్కులు సాధించి ఎస్టీ కేటగిరీలో 35వ ర్యాంకు, జనరల్ కేటగిరీలో 1,157వ ర్యాంకు సాధించారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు మానస ఉన్నత పాఠశాలలో చదివిన అక్షర 10/10 జీపీఏ సాధించారు. ఇంటర్మీడియట్‌లో 975 మార్కులు సాధించి, అనంతరం నీట్‌లో ప్రతిభ కనబరిచి ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు పొందారు.ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అక్షర తల్లిదండ్రులు రతిలాల్, రాజేశ్వరి తమ కుమార్తె చిన్ననాటి కల సాకారం కావడం, ప్రతిష్టాత్మక వైద్య కళాశాలలో సీటు లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.తండా నుంచి చదువుకుని రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక వైద్య కళాశాలలో సీటు సాధించిన అక్షరకు రాయికల్ మండలంలోని గిరిజన గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మాన్యానాయక్ సర్పంచ్ తిరుపతి నాయక్, చింతలూరు వనిత--రమేష్, వస్తాపూర్ తిరుపతి నాయక్, అల్యానాయక్ తండా జ్యోతి--సంతోష్ తదితరులు అక్షరను, ఆమె తల్లిదండ్రులను అభినందించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**కోరుట్ల మండలం మోహన్‌రావుపేట శివారులో ఘటన**

**వాహనం కోసం పోలీసుల గాలింపు**

**కోరుట్ల, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



జాతీయ రహదారి-63పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. కోరుట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని మోహన్‌రావుపేట గ్రామ శివారులో వాగు బ్రిడ్జి సమీపంలో గురువారం (సెప్టెంబర్ 3) రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మేడిపల్లి గ్రామానికి చెందిన దోమల లక్ష్మణ్ తన హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనంపై మాచాపూర్ నుంచి మేడిపల్లి వైపు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఆయన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మణ్‌కు తలకు తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు ప్రాథమికంగా వెల్లడైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదాన్ని ప్రత్యక్షంగా చూసిన వారిని విచారించడంతో పాటు ఆధారాలను సేకరిస్తున్నారు. సమీపంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ వాహనాన్ని గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే కోరుట్ల పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## బీజేపీ మహిళా నాయకురాలిని పరామర్శించిన : డాక్టర్ అనూప్ రావు దంపతులు

**కోరుట్ల, సెప్టెంబర్, 04 (ప్రజామలుపు) :**




ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ జగిత్యాల జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఛేట్టిపల్లి మమతను డాక్టర్ అనూప్ రావు దంపతులు శుక్రవారం పరామర్శించారు. కోరుట్ల పట్టణ బీజేపీ కార్యదర్శి ఛేట్టిపల్లి ఓం ప్రకాష్ సతీమణి అయిన మమత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ స్వీతీ అనూప్ రావు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి మమతకు అందుతున్న చికిత్స ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. మమతకు పలు ఆరోగ్య జాగ్రత్తలు సూచనలు చేసిన డాక్టర్ స్వీతీ అనూప్ రావు, ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు









**శామీర్ పేట, సెప్టెంబర్ 4 ( ప్రజా మలుపు) :**

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో శుక్రవారం వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఉదయాన్నే ఆయా గ్రామాల్లో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ళ ముందు శ్రీకృష్ణుని పాద ముద్రలను వేసుకున్నారు. చిన్నారులకు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలు వేసి ఆనందోత్సవాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు.

శామీర్ పేట లో....

మండల కేంద్రం శామీర్ పేట లో స్వాధ్యాయ పరివారం ఆధ్వర్యంలో చిన్నారులచే వేషధారణ వేయించి కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి భజనలు చేస్తూ రామాలయం, ఫ్రెండ్స్ కాలనీ, వీరభద్ర స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించి తిరిగి శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.

# అలియాబాద్ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన చామకూర మహేందర్ రెడ్డి






**శామీర్‌పేట, సెప్టెంబర్ 4( ప్రజా మలుపు) :**

స్వర్గీయ కీ.శే.బండి రాఘవరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. బిఆర్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ బండి రామిరెడ్డి, శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నమెంట్ లో అలియాబాద్ మున్సిపాలిటీ నుంచి 18 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ రాఘవరెడ్డి అలియాబాద్ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. శనివారం జరిగే రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా విజేతలకు నగదు బహుమతిని అందజేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, గూడె ఎల్లయ్య, మధుసూదన్ రెడ్డి, తాడెం కుమార్, వంగ వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం





**రాయికల్, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు):**

రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన ముంజం భాగ్యలక్ష్మి, వెంకటరెడ్డి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కార్యక్రమానికి హాజరై నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి చీరను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఇంటి నిర్మాణం, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, అర్హులైన కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రావు, కోల శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్, మోహన్‌రావు, నాయకులు బాపురావు, అజయ్, వివిధ గ్రామాల సర్పంచులు ఆంజనేయులు, మోహన్, మహేందర్, రమేష్, చంద్రశేఖర్, మల్లేష్, తిరుపతి, ప్రసాద్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌తో పాటు మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
ప్రజా మలుపు
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు ప్రజల గళం
తెలుగు దినపత్రిక
శనివారం | సెప్టెంబర్ | 5 | 2026



# 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మహిళల ఆగ్రహం





**దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లిలో మహిళా సదస్సు -- నిరసన, వంటావార్పు**

**పెద్దపల్లి ప్రజా మలుపు (సెప్టెంబర్ 04)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ఆధ్వర్యంలో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలంతా కలిసి రోడ్డుపైనే కూరగాయలు తరిగి వంటావార్పు నిర్వహించారు. రెండు గంటల పాటు ఆటపాటలు, బతుకమ్మ పాటలతో పాటు ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ఎత్తిచూపే పాటలు పాడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలు ఎక్కడ అమలయ్యాయని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెంచుతామని చెప్పిన పెన్షన్లు, విద్యార్థినీలకు స్కూటీలు, కల్యాణలక్ష్మి--షాదీముబారక్ మొత్తాన్ని పెంచుతామని చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళల జీవితాల్లో మార్పు తీసుకువస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు."ఒక్క నెల ఆగండి.. రూ.4,000 పెన్షన్ ఇస్తాం" అని ఎన్నికల సమయంలో చెప్పిన రేవంత్ రెడ్డి, వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఆ హామీని ఎందుకు అమలు చేయలేదని దాసరి మనోహర్ రెడ్డి ప్రశ్నించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు వెయ్యి రోజులు గడిచినా ఒక్కొక్క హామీని తప్పించుకుంటూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో మహిళల సంక్షేమానికి అమలు చేసిన పథకాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఒంటరి మహిళలకు పెన్షన్, బీడీ కార్మికులకు పెన్షన్, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలతో మహిళలకు అండగా నిలిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి మహిళలు, పిల్లలు, కుటుంబాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి మహిళలను మహారాణులుగా గౌరవించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి, కనీసం సైకిల్ కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దాసరి మనోహర్ రెడ్డి ఎద్దేవా చేశారు. మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి దాసరి మమత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమత రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను ఒక్కొక్కటిగా పక్కన పెట్టిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మహిళల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం చేస్తామని చెప్పి మాట తప్పడం, ప్రతి మహిళకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తామని చెప్పి అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ మోసానికి నిదర్శనమన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం, మరోవైపు మహిళలకు ఇచ్చిన అనేక ప్రధాన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను బలోపేతం చేయాల్సింది పోయి వాటి ప్రయోజనాలను మహిళలకు దూరం చేస్తున్నారని ఆమె విమర్శించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంక్షేమాన్ని రాజకీయ ప్రచారానికి పరిమితం చేయకుండా, గతంలో అమలైన సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మహిళలకు ఆర్థిక భరోసా, విద్యార్థినీలకు స్కూటీలు, కల్యాణలక్ష్మి మొత్తాన్ని పెంచడం, షాదీముబారక్ మొత్తాన్ని పెంచడం వంటి అంశాలను ప్రస్తావించిన ఆమె.. హామీలు ఇచ్చిన సమయంలో మహిళలను గుర్తు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు మాత్రం వారి సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. మహిళలతో పాటు వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం సామాజిక భద్రతకు పెద్దపీట వేసి అర్హులైన వారికి పెన్షన్లు అందించిందని, ఇప్పుడు పెన్షన్ల పెంపు హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం "మార్పు తీసుకొస్తాం" అని చెప్పి మహిళల జీవితాల్లో మరిన్ని సమస్యలు సృష్టించిందని ఆమె ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళలు అడుగుతుంటే సమాధానం చెప్పకుండా తప్పించుకోవడం సరికాదన్నారు. మహిళలు అడుగుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఇచ్చిన హామీలకు గడువు చెప్పాలి. అమలు చేయని హామీలను వెంటనే అమలు చేయాలి. లేకపోతే మహిళలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని దాసరి మమత రెడ్డి హెచ్చరించారు. మహిళలు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని, మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని దాసరి మమత రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రామ సర్పంచ్లు, పెద్ద మొత్తంలో మహిళలు పాల్గొన్నారు

## కోర్టు ఆదేశాలు ఉన్నా అక్రమ నిర్మాణాలు

**కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు బాధితుడి ఫిర్యాదు**

**పెద్దపల్లి ప్రజా మలుపు (సెప్టెంబర్ 04)**



పెద్దపల్లి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో తన భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తూ పట్టణానికి చెందిన ఆడప సంతోష్‌కుమార్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కోర్టుల్లో కేసులు కొనసాగుతున్నప్పటికీ నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అడప సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. పట్టణంలోని గాంధీ బొమ్మ వెనుక ఉన్న 425 గజాల భూమిని బ్యాంకు వేలంలో కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే పడాల నరేష్‌గౌడ్, ఏడ్ల శంకరయ్యలు కలిసి తన భూమితో పాటు అదనంగా 115 గజాల స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఈ భూవివాదంపై పెద్దపల్లి కోర్టులో కేసు కొనసాగుతున్న సమయంలోనే అక్రమ నిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. అయినప్పటికీ నిర్మాణ పనులను తిరిగి కొనసాగిస్తున్నారని, కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సంతోష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై హైకోర్టులోనూ కేసు కొనసాగతున్నా.. కమిషనర్ ఆర్డర్ వున్నా.. గవర్నమెంట్ సెలువు చూసుకుని శుక్రవారం కబ్జా చేసిన స్థలంలో షెడ్ నిర్మాణం చేశారని వాపోయారు. భూవివాదానికి సంబంధించిన కోర్టు ఉత్తర్వులు, ఇంజక్షన్ ఆర్డర్, మున్సిపల్ అధికారులకు ఇచ్చిన నోటీసులు తదితర పత్రాలను తన ఫిర్యాదుతో పాటు కలెక్టర్, మున్సిపాలిటీ అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. కోర్టు కేసు పరిష్కారమయ్యే వరకు వివాదాస్పద స్థలంలో నిర్మాణ పనులను నిలిపివేసి, అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని కబ్జా ప్రయత్నాలను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఇదే విషయంపై స్థానిక పోలీసు, మున్సిపల్ అధికారులకు కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోవడం లేదని సంతోష్‌కుమార్ వాపోయారు. కోర్టు పరిధిలో ఉన్న భూవివాదంలో నిర్మాణ పనులు కొనసాగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో కళావతి, లక్ష్మి రాజం, ఎస్. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మోరీలు తవ్వారు.. పూడ్చడం మరిచారు!

**పెద్దపల్లి ప్రధాన రహదారి విస్తరణలో మున్సిపాలిటీ తీరుపై వ్యాపారుల ఆవేదన**

**రాజకీయ ఒత్తిళ్లతో చిన్న వ్యాపారులపై వేధింపుల ఆరోపణలు.. పండుగల సీజన్ వ్యాపారాలపై ప్రభావం**

**పెద్దపల్లి ప్రజా మలుపు (సెప్టెంబర్ 04)**

పెద్దపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు వ్యాపారులకు, భవన యజమానులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాల ముందు డ్రైనేజీ కోసం భారీ మోరీలు తవ్విన మున్సిపల్ అధికారులు వాటిని సుమారు 25 రోజులుగా అలాగే వదిలేయడంతో వ్యాపారాలు దెబ్బతింటున్నాయని స్థానిక వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించి తమ ఆస్తుల విషయంలో నిబంధనల ప్రకారం చట్టపరమైన ప్రక్రియను పాటించాలని కోరుతూ పలువురు వ్యాపారులు, భవన యజమానులు హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు నుంచి తమకు న్యాయపరమైన రక్షణ, ఉత్తర్వులు లభించినప్పటికీ వాటిని అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి చిన్న వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడుతున్నారు. అధికారులు సూచించిన మార్కింగ్ మేరకు ఇళ్లు, వ్యాపార సముదాయాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఒత్తిడి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. అయితే తమ ఆస్తుల విషయంలో చట్టబద్ధమైన ప్రక్రియను పాటించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, దుకాణాల ముందు డ్రైనేజీ నిర్మాణం కోసం తవ్విన భారీ గోతులను పనులు పూర్తిచేయకుండా వదిలేయడంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని చెబుతున్నారు. గోతుల కారణంగా దుకాణాల వద్దకు కస్టమర్లు చేరుకునే పరిస్థితి లేకపోవడంతో రోజువారీ అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. ముందున్న దసరా, దీపావళి పండుగల సీజన్ తమకు అత్యంత కీలకమని, ఏడాది మొత్తంలో జరిగే వ్యాపారంలో ఈ కాలానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని వ్యాపారులు పేర్కొన్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు, గోతుల కారణంగా వినియోగదారులు దుకాణాల వైపు రావడం లేదని, దీంతో పండుగల సీజన్ వ్యాపారం పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తవ్విన మోరీల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో పాటు చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు చెబుతున్నారు. దోమలు, ఈగలు పెరిగిపోవడంతో ప్రజారోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, ఇళ్లు, దుకాణాల్లోకి వెళ్లేందుకు కూడా సరైన మార్గం లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని పేర్కొంటున్నారు. ఒకవైపు కోర్టు ఆదేశాలను గౌరవించకుండా ఆస్తుల విషయంలో ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు వస్తుండగా, మరోవైపు ప్రజలకు అవసరమైన డ్రైనేజీ, రాకపోకల సౌకర్యాలను కల్పించే పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం ఎంతవరకు సమంజసమని స్థానికులు, వ్యాపార సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని సమీక్షించాలని వ్యాపారులు కోరుతున్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ చట్టపరమైన ప్రక్రియను పాటించడంతో పాటు తవ్విన మోరీల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి గోతులను పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు. పండుగల సీజన్‌లో తీవ్రంగా నష్టపోతున్న చిన్న వ్యాపారులకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.



## సౌదీ అరేబియా తెలుగు భాషా దినోత్సవానికి మంత్రి పొన్నం, ఎమ్మెల్యే సత్యంకు ఆహ్వానం

**రాయికల్, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు):**

సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఈ నెల 18న నిర్వహించనున్న తెలుగు భాషా దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) ప్రతినిధి బృందం ఆహ్వానించింది. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన సాటా ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియాలో సాటా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల గురించి ప్రతినిధులు మంత్రికి వివరించారు.





విదేశాల్లో తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు తెలుగు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిం చేందుకు సాటా చేస్తున్న కృషిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ మాతృభాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమావేశంలో సాటా ప్రతినిధులు మహేష్ కె.పీ, భాస్కర్ రెడ్డి వొంటెల, పవన్ కుమార్ పి, గణపతి రెడ్డి, జవ్వాజి మల్లేశం, నాజియా మిరజ్, శికంధర్ పాల్గొన్నారు. సాటా వ్యవస్థాపకులు మల్లేశన్, వివిధ ప్రాంతాల అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, శార్వాణి విద్యాధరాణి, తేజ పల్లెం, పామిరెడ్డి రామిరెడ్డి, కోర్ టీమ్ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

జనరల్ న్యూస్

ప్రజా మలుపు

తెలుగు ప్రజల గళం PRAJA MALUPU TELUGU DAILY తెలుగు దినపత్రిక


## వైద్య విద్యకు ఎంపికైన రాయికల్ విద్యార్థి

**రాయికల్, సెప్టెంబర్ 4 (ప్రజా మలుపు):**



రాయికల్ పట్టణంలోని కేశవనగర్‌కు చెందిన సాంబారు శ్రీనివాస్--పద్మ దంపతుల కుమారుడు సాంబారు మణికంఠ నీట్--2026లో 458 మార్కులు సాధించి కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో ప్రభుత్వ కోటాలో వైద్య విద్య అభ్యసించేందుకు సీటు సాధించాడు.మణికంఠ పదో తరగతి వరకు రాయికల్‌లోని ప్రగతి పాఠశాలలో విద్యనభ్యసించగా, ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్‌లో పూర్తి చేశాడు. చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ నీట్‌లో మంచి మార్కులు సాధించి వైద్య విద్యకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాయికల్ పట్టణానికి చెందిన నాయకులు, పద్మశాలి సేవా సంఘం నాయకులు మణికంఠను అభినందించి, భవిష్యత్తులో వైద్య రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## గ్రామ గ్రామాన ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**జోగిపేట: సెప్టెంబర్ 4:( ప్రజా మలుపు):**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని జోగిపేటలో మరియు గ్రామ గ్రామాన సాంప్రదాయ బద్ధంగా శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పిల్లలతో వివిధ కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహించారు. శు క్రవారం జోగిపేట లోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం వద్ద జరిగిన జన్మాష్టమి వేడుకలో పాల్గొన్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులు రాధ కృష్ణుల వేశాదారణలో అందరినీ ఆకట్టుకున్నారు. గోపాల బాలలతో ధార్మిక సమితి అధ్వర్యంలో ఉట్టి కొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక క్లాక్టవర్ వద్ద వివిధ సంఘాల వారు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించే ఊరేగింపుగా మెయిన్ రోడ్డు పై గల వీరాంజనేయ ఆలయం వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపులతో వెళ్లారు. శ్రీ గోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జోగిపేట ఏఎంసీ చైర్మన్ డిబి. నాగభూషణం, చాపల వెంకటేశం, బీర్ల శంకర్ పి పాండరీ శ్రీకాంత్ తదితరులు చిన్నారులతో పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శ్రీమతి పద్మ ఉమామహేశ్వరి ఎంపిక

**మెదక్ :సెప్టెంబర్ 4:( ప్రజా మలుపు):**



మెదక్ జిల్లా చిలిపి చేడ్ మండలం పరిధిలో చిట్కుల్ కస్తూరిబా గాంధీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శ్రీమతి పద్మ ఉమామహేశ్వరి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనందున ఉపాధ్యాయుల దినోత్సవం 2026 సందర్భంగా శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ప్రజా ప్రతినిధులు చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకొని ఉన్నట్టు తెలిపారు. 2008 నుండి పాఠశాలలో పనిచేస్తూ క్రమశిక్షణ 100% రిజల్ట్ రావడానికి ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు ఎంపికైనట్లు తెలిపారు.

# అతి పెద్ద 420లు.. బీఆర్ఎస్ నేతలే!





**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 04 (ప్రజా మలుపు):**

బీఆర్ఎస్ నేతలే దేశంలో అతి పెద్ద 420లని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినా.. రైతులకు చుక్కనీరు అందించలేకపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రాజేందర్ రావు పాల్గొన్నారు. ఇందిరా చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్‌రామ్ చౌక్ మీదుగా కోర్టు చౌరస్తా, అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వెలిచాల రాజేందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విషప్రచారంపై తీవ్రంగా మండిపడ్డారు. “పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అయినా ఇచ్చిందా?” అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందించే కార్యక్రమం కొనసాగుతోందని, ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. రెండో విడతలో మరో రెండు లక్షల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ.. రూ.22 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. పేదలకు సన్నబియ్యం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళు ్లు, గ్యాస్ సబ్సిడీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.బీఆర్ఎస్, బీజేపీ నేతలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాజేందర్‌రావు అన్నారు. రాబోయే రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ నేతల పరిస్థితి అధ్వానంగా తయారైందని, “రాత్రి డీల్.. తెల్లారితే రీడీల్” అంటూ ఆ పార్టీ నేతల తీరుపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, గసిగంటి కుమార్, కోడూరి రవీందర్‌గౌడ్, మిడిదొడ్డి కపిల్ మాధవ్, తిప్పారపు శ్రీనివాస్, రాచర్ల పద్మ, మాలోతు మహాలక్ష్మి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు





**కరీంనగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా 1000 రోజుల సంబరాలు.. భారీ బైక్ ర్యాలీ**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న 1000 రోజుల ప్రజా పాలనను పురస్కరించుకుని కరీంనగర్ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఇందిరా చౌక్ వద్ద ప్రారంభమైన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని, అనంతరం నగరంలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇందిరా చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్‌రామ్ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. కాంగ్రెస్ శ్రేణులు పార్టీ జెండాలు చేతబూని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి ఫలాలు పేదలకు చేరుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చామని పేర్కొన్నారు.గత పాలనలో ఉన్న ఫామ్‌హౌస్ పాలనకు భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల గడప వద్దకు పాలనను తీసుకొచ్చిందని అంజన్ కుమార్ విమర్శించారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, రానున్న రోజుల్లో కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలకే పరిమితమవు తున్నాయని, ప్రజలు మాత్రం ప్రజా పాలనను ఆశీర్వదిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు వెలిచాల రాజేందర్ రావు, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఆకుల నర్సయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా, దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో దుర్షేడు వైపు నుంచి కరీంనగర్ వైపు ఇసుక లోడుతో వస్తున్న మూడు ట్రాక్టర్లను అనుమానంతో ఆపి తనిఖీ చేశారు. ఇసుక తరలింపునకు సంబంధించిన అనుమతులు, రవాణా పత్రాలను చూపించాలని పోలీసులు కోరగా డ్రైవర్లు ఎలాంటి అనుమతులు లేవని వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. చేగుర్తి ప్రాంతంలోని ఇసుక బాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో నింపుకొని కరీంనగర్‌లో అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిని సంబంధిత తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో కూడా ఇలాంటి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లు రికార్డులు ఉంటే నిబంధనల ప్రకారం వారి వివరాలను నమోదు చేసి షీట్ ఓపెన్ చేసే చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ హెచ్చరించారు. ఇకపై అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైన సందర్భాల్లో






ట్రాక్టర్లను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కేసులో డ్రైవర్లు, ట్రాక్టర్ యజమానులుగా పేర్కొన్న ఎగురుల వెంకటేశం, గన్ను మణిదీప్, భూతం మధుపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపడతామని ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన

**కాంగ్రెస్ సర్కార్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారు**

**మాజీ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం**

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం 'వంటా వార్పు' కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో గులాబీ శ్రేణులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలతో కలిసి వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ కార్యక్రమం మహిళలతో ముడిపడి ఉంటుందని, అలాంటి మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం 'కళ్యాణ లక్ష్మి' పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని విమర్శించారు. అలాగే ఆడబిడ్డలకు ప్రతినెలా రూ. 2,500, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు మహిళల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రజా సమస్యలపై నిరసనల ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని, రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనూ ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని ఆయన అన్నారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. కొండా సురేఖ బర్తరఫ్ అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ అది కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారమని గంగుల కమలాకర్ తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనకు వెయ్యి రోజులు పూర్తయ్యాయని, ఇంకా 825 రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రివర్గం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. కొండా సురేఖ రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి వికెట్ పడిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మంత్రివర్గంలో రెండు కుటుంబాలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతుందన్న నమ్మకం తనకు లేదని అన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే శక్తిని రోజురోజుకూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోల్పోతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ చేస్తున్న ప్రజా పోరాటాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని వినోద్ కుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, సుధగోని మాధవి, గాదె రూప, యూసుఫ్, అలీ, జమ్మ, కరీంనగర్ రూరల్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలానగర్‌లో వేడెక్కిన రాజకీయం, ఉద్రిక్తత.. కాంగ్రెస్ నేతల అరెస్ట్..!

**బాలానగర్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

తెలంగాణలో ప్రజా సమస్యలు, నిరసనలతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, సవాళ్లతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ క్రమంలోనే కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమం బాలానగర్‌లో ఉద్రిక్తతకు దారితీసింది. బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయితే, ఎమ్మెల్యే కృష్ణారావు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా యత్నించాయి. బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కాన్వాయ్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. రంగంలోకి దిగిన పోలీసులు కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను అడ్డుకున్నారు. నిరసన తెలిపిన బాలానగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ నాయకుడు ఆకుల నరేందర్‌తో పాటు శివ, రవి గౌడ్, మహేందర్, శ్వేత తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన : జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



కోరుట్ల పట్టణానికి చెందిన మామిడిపల్లి విజయ్ మేనకోడలు వివాహ వేడుకలు శుక్రవారం పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లింగారెడ్డితో పాటు వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీచర్ ఫోన్ యూజర్ల కోసం యూపీఐ పేమెంట్లను ప్రారంభించిన ఫోన్పే

**ఇంటర్నెట్ లేకుండా క్షణాల్లో డబ్బులు పంపించే, మర్చంట్ పేమెంట్లు చేసే అవకాశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**




భారతదేశ వ్యాప్తంగా ఉన్న ఫీచర్ ఫోన్ యూజర్లు ఇకపై ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండానే యూపీఐ పేమెంట్లు చేయగలిగే సదుపాయాన్ని కల్పించే ఫోన్ పే యూపీఐ 123పేని లాంచ్ చేస్తున్నట్లు ఫోన్పే ఈరోజు ప్రకటించింది. దీంతో, భారతదేశంలోని 20 కోట్లకు పైగా ఫీచర్ ఫోన్ యూజర్లకు యూపీఐ పేమెంట్లను అందుబాటులోకి తెచ్చిన మొట్టమొదటి ప్రధాన థర్డ్-పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్గా (టీపాప్) ఫోన్పే నిలిచింది. ఆర్థిక సమ్మిళితాన్ని పెంపొందించే దిశగా, డిజిటల్ పేమెంట్ల సర్వీస్లకు నోచుకోని వర్గాలనూ ఆ పరిధిలోకి తీసుకొచ్చేందుకు పడిన ముఖ్యమైన అడుగు ఇది. ఈ సర్వీస్ అనేది నోకియా, హెచ్ఎండి, లావా ఇంటర్నేషనల్ మరియు ఐటెల్ డివైస్‌లలో ముందుగానే ఇన్‌స్టాల్ అయ్యి వస్తుంది, రానున్న నెలల్లో ఇతర హ్యాండ్‌సెట్ తయారీదారులతో పార్ట్‌నర్‌షిప్‌లు కూడా అందుబాటులోకి రానున్నాయి. ఫీచర్ ఫోన్‌లలో యూపీఐ పేమెంట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మా స్వంత టెక్నాలజీ స్టాక్‌పై ఆధారపడి ఈ లాంచ్ రూపొందించబడింది. అత్యంత నమ్మదగినదిగా డిజైన్ చేసిన ఈ ఫోన్ పే యూపీఐ 123పే అనేది పటిష్టమైన ఎస్ఎంఎస్ -ఆధారిత ఆర్కిటెక్చర్ను ఉపయోగిస్తుంది, దీంతో 2జి కనెక్టివిటీ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా లావాదేవీలు విజయవంతంగా పూర్తయ్యేలా చూస్తుంది. ఈ ప్లాట్ఫామ్లో మొబైల్ నంబర్లు లేదా యూపీఐ ఐడిలను ఉపయోగించి, ఎలాంటి అవాంతరాలు లేకుండా డబ్బును ఒకరికి ఒకరు (పి2పి) పంపవచ్చు, అంతేకాకుండా యూపీఐ ఐడిలు, క్యూఆర్ కోడ్ స్కానింగ్తో వ్యక్తి నుండి వ్యాపారికి చేసే (పి2ఎం) పేమెంట్లకు కూడా వీలు ఉంది. పేమెంట్లు చేయడమే కాకుండా, ఫీచర్ ఫోన్ యూజర్లు తమ అకౌంట్లను మేనేజ్ చేయడం, అకౌంట్ బ్యాలెన్స్‌ను చెక్ చేసుకోవడం, లావాదేవీల హిస్టరీలను చూడటం వంటివి కూడా చేయవచ్చు. రాబోయే అప్డేట్లలో ఫీచర్ ఫోన్లలో ఇంతకుముందు అందుబాటులో లేని బిల్లు పేమెంట్లు, రీఛార్జ్లు, ఆధార్-ఆధారిత యూపీఐ ఆన్బోర్డింగ్ వంటి అధునాతన సదుపాయాలను పరిచయం చేయనున్నాము. వీటికి అదనంగా, సెటప్, యాక్టివేషన్ ప్రక్రియలో ఫీచర్ ఫోన్ యూజర్లకు మార్గనిర్దేశం చేయడం కోసం మాటల ద్వారా (వాయిస్-ఫస్ట్), ఏఐ సహాయంతో పనిచేసే హెల్ప్‌లైన్ను ఫోన్పే అందుబాటులోకి తెచ్చింది. సంక్లిష్టమైన ఐవీఆర్ మెనూలకు భిన్నంగా, ఈ మాట్లాడుతూ సహాయం అందించే వాయిస్ అసిస్టెంట్ అనేది ఇంగ్లీష్తో పాటు 12 భారతీయ భాషలలో అందుబాటులో తెచ్చారు.

## దొంగతనం కేసులో మహిళా అరెస్ట్ : పట్టణ ఎస్ఐ లవ కుమార్

**జహీరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

పట్టణంలో జరిగిన చోరీ కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న పట్టణ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ లవ కుమార్ ప్రత్యేక బృందం ద్వారా సిసి ఫూటెజీ సహాయంతో దొంగతనం చేసిన మహిళను అరెస్ట్ చేసి నిందితురాలికి జైలుకు పంపారు. పట్టణ ఎస్ఐ లవ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మొన్న తేది: 03.09.20 26 నాడు మద్యాహ్నం 03.00 గ.లకు జహీరాబాద్ టౌన్, అహ్మద్ నగర్ కు చెందిన పిర్యాది షకీల్ పాష తండ్రి ఖలీల్ మియా వయస్సు : 30 సం రాలు, కులం : ముస్లిం, వృత్తి : ప్రయివేట్ టీచర్ ఇంట్లో ఎవరు లేని సమయంలో నేరస్తురాలు అయిన జయశ్రీ తన వెంట తెచ్చుకున్న రాడ్డు మరియు స్క్రూ డ్రైవర్ సహాయంతో పగలగొట్టి, తర్వాత ఇంట్లోకి వెళ్లి బీరువా తాళం కూడ పగలగొట్టి, బీరువా లోనుంచి 1) 02 మాసాల నల్ల పూసల దండ, 2) 20 తులాల వెండి పట్ట గొలుసులు 3) 02 వెండి కాళ్ళ కడియాలు దొంగతనం చేసుకొని వెల్లిపోయినాది. ఇట్టి విషయంలో జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సీఆర్ . నంబర్. 380/2026 యు/ఎస్ 331(3), 305 బిఎన్స్ కేసు నమెదు అయినది. దర్యాప్తులో భాగంగా ఎస్సై లవ కుమార్ , ఐడి పార్టీ మరియు సిబ్బంది కల్సి తేది:04.09.2026 నాడు దొంగతనం చేసిన నేరస్తురాలు జయశ్రీ భర్త స్వర్గీయ కన్వర్, కులం : మంగర్వాడి, వృత్తి : కూలి, నివాసం సేడం రోడ్డు, భారత్ తండా, 44 గుల్బర్గా (జగత్ కలబుర్గి) జిల్లా, కర్ణాటక ను అరెస్ట్ చేసి, దొంగతన చేసిన సొత్తును మొత్తంను రికవరీ చేసి జైలుకు పంపనైనది.



జనరల్ న్యూస్
ప్రజా మలుపు
తెలుగు ప్రజల గళం
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు దినపత్రిక

# ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దే

## వెయ్యి రోజుల పాలనాపై నీరసనలో పాల్గొన్న అల్గోల్ బిఆర్ఎస్ శ్రేణులు

**సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి నీ అభినందించిన ఎమ్మెల్యే మాణిక్ రావు**

**జహీరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు నిరసనగా చేపట్టిన 8 రోజుల ధర్నా కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆల్గోల్ గ్రామం నుంచి ఆల్గోల్ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ముఖ్యంగా మహిళలకు నెలకు రూ. 2,500 అందించే హామీని నెరవేర్చాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని వారు కోరారు. ఆల్గోల్ నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొనడంతో ధర్నా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**




శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించి శ్రీకృష్ణుడికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమాలు చిన్నారులు, యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణుడు, గోపికలు, మహర్షి అగస్త్యుడు తదితర వేషధారణల్లో చిన్నారులు ముస్తాబై సందడి చేశారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గోవిందా.. గోపాలా" అంటూ కృష్ణనామస్మరణతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన రాష్ట్ర ప్రోటోకాల్, కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



**దుండిగల్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి దుండిగల్ సర్కిల్ 294 డివిజన్ డబుల్ బెడ్ రూమ్స్, డి.పోచంపల్లికి చెందిన పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక వివిధ సమస్యలను ఎదుర్కొంటు వారు రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డిగారిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. అనంతరం శుక్రవారం బొంగునూరి కిషోర్ రెడ్డి ఆయన కార్యాలయం నందు లబ్ధిదారులు గశీడిమైస్సమ్మ అబ్దుల్ రెహమాన్ డి.పోచంపల్లి ఉమాకాంత్ కి (పంతులు) వారి చేతుల మీదగా సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహా రెడ్డి, గంట శివారెడ్డి, లింగం గౌడ్, తిరుపతి రెడ్డి, కృష్ణ, మహేష్, టీమ్ బికెర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







**మిగిలిన కొన్ని హామీలను త్వరలో అమలుకు కార్యాచరణ**

**ప్రజా పాలనతో సామాన్యులకు లబ్ది చేకూరుస్తున్నాం : ఇంచార్జ్ డా చంద్రశేఖర్**

**పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతమైన బైక్ ర్యాలీ**

**జహీరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

ఎన్నికల్లో ఇచ్చిన దాదాపు ప్రతి హామీని అమలు చెయ్యడం జరిగిందని, మిగిలిన కొద్దిపాటి హామీలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలుకు చర్యలు తీసుకుంటున్నారని మాజీ మంత్రి, ఇంచార్జ్ డా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 1000 రోజుల ప్రజా పాలనా విజయవంతంపై నిర్వహించిన వెయ్యి బైకుల ర్యాలీ విజయవంతం అయింది. అనంతరం డా ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్లు మహమ్మద్ యూనుస్, అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మండల అధ్యక్షులు హుగ్గేల్లి రాములు, సువర్ణ-మల్లన్న పాటిల్, ఉదయ్ శంకర్ పాటిల్, పవన్ రాథోడ్ గారు, పట్టణ అధ్యక్షులు ముజాఫ్ఫార్ హుస్సేన్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం నర్సింలు, తాజా మాజీ మండల పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో పలు గ్రామాల్లో ఫాగింగ్ మెషిన్లు పంపిణి





**సామజిక సేవల్లో దూసుకుపోతున్న కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి**

**జహీరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

శుక్రవారం నాడు తన సొంత నిధులతో 4 గ్రామాల్లో తాను స్వయంగా పర్యటించి తన చేతుల మీదుగా ఫాగింగ్ మిషన్ లు పంపిణి చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహిర్ మండలంలో సజ్జాపూర్, ఖానాపూర్, కొత్తూర్ (కే) పిచరాగడి తాండ, గ్రామాలకు దోమల బారిన ప్రజలు పడకుండా ఫాగింగ్ మిషన్లు పంపిణి చేశారు. అయన చేపడుతున్న సేవ కార్యక్రమలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి సేవలు కె. ప్రసాద్ రెడ్డి చేయడం చాల అద్భుతం అన్నారు. అదేవిదంగా ఆయనకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో పిచరాగడి తాండ సర్పంచ్ ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, ఖానాపూర్ సర్పంచ్ బుర్కా ఆనంద్, కొత్తూరు (కే) సర్పంచ్ పిల్లి నర్సింలు, సజ్జపూర్ గ్రామ సర్పంచ్ పద్మావతి, ఉప సర్పంచ్ లు మైసయ్య, మల్లేశం, సంగమేష్, కాంగ్రెస్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, నర్సింలు, రాజు, అబ్రహం, దిలీప్, యాదప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో మాట నీలుపుకున్న కాంగ్రెస్

**15 లక్షల నూతన రేషన్ కార్డులు మంజూరు : పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్**

**రైతు రుణమాఫీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ దే**

**మీడియా సమావేశంలో సర్పంచ్ ప్రేమ్ సింగ్ రాథోడ్**

**జహీరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు):**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 80 శాతనికి పైగా అమలు చేసి తమ చిత్తశుద్దిని నిరూపించుకుందని, రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు పట్టణంలోనీ సుభాష్ గంజ్ ఆవరణలో గల పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో లచ్చ నాయక్ తండా సర్పంచ్ ప్రేమ్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల అనంతరం విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన కొద్దీ రోజుల వ్యవదిలోనే 35 లక్షలకు పైగా రైతులకు రుణమాఫీ చేసిందని, ఆరు విడతలకుపైగా రైతు భరోసా ఖాతాల్లో జమ చేసిందని, అర్హులైన ఇల్లులేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తు అండగా నిలుస్తుందనీ, భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12 వెయ్యిల ఆర్థిక సహకారం అందిస్తుందని, ఇన్ని సంక్షేమ కార్యక్రమలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సరైన ప్రచారం లేక వెనకబడిపోతున్నామని, బిఅర్ఎస్ పార్టీ చేయని కార్యక్రమలను ప్రజలకు చెప్పి మభ్యపెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవర్ శ్రీనివాస్ నాయక్, మాల్చేల్మ డిప్యూటీ సర్పంచ్ సీను నాయక్ తదితరులు ఉన్నారు.



# ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం : బిఆర్ ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.

# శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ నగర్ డివిజన్‌లోని చెరుకుపల్లి కాలనీ, పాపయ్య నగర్ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.చెరుకుపల్లి కాలనీలో శ్రీ వంశీకృష్ణ యాదవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 32 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్ లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లోనూ స్థానిక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతియుతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం మరింత బలపడాలని, సంస్కృతి సాంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ దైవభక్తి మార్గంలో నడవాలని సూచించారు. అదేవిధంగా శ్రీకృష్ణుడి రూపంలో వేషధారణ ధరించిన బాలలతో పాటు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించిన



చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు..అనంతరం కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్, లింగం యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు,ఎంవీ రావు, జెపి కుమార్, కిషోర్,సురేష్ మరియు పాపయ్య నగర్ కమిటీ సభ్యులు రంగనాథ్, వెంకట్ రావు శ్రీనివాస్ రావు, తిరుమల రాజ్, గాజుల శ్రీనివాస్ లతో పాటు భక్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో శ్రీకృష్ణ యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నిజాంపేట్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

ప్రగతి నగర్ డివిజన్‌లోని శ్రీనివాస నగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో శ్రీకృష్ణ యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జేకే శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, టీచర్స్ సెల్ కో కన్వీనర్ సుమన్ రావు జిల్లా వైస్ ప్రెసిడెంట్ రవి యాదవ్, యాదగిరి జిల్లా అధికార ప్రతినిధి యాదగిరి, చక్రధర్, బిల్డర్ సెల్ అధ్యక్షులు పద్మ ప్రసాద్, ప్రగతి నగర్ జనరల్ సెక్రెటరీ మదన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ వేణుమాధవ్, బీజేవైఎం అధ్యక్షులు పవన్, సీనియర్ నాయకులు సతీష్ కృష్ణ, సందీప్ తదితర ప్రముఖులు, పెద్ద సంఖ్యలో యాదవ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు మా సహాయ సహకారాలు ఉంటాయి : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



ఈరోజు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, కమిటీ సభ్యులు విలాస్ రావు, నర్సాగౌడ్, కృష్ణయ్య, ప్రభు, కృష్ణమోహన్, సత్తిరెడ్డి, వెంకటేష్, మురళి, శంకర్, మల్లికార్జున్, రామకృష్ణంరాజు, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ లో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న కొలను హన్మంత్ రెడ్డి



**నిజాంపేట్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



ప్రగతి నగర్ డివిజన్‌లోని శ్రీనివాస నగర్ కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణం లో శ్రీకృష్ణ యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. కార్యక్రమం లో బండారి లేఔట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసు వరగాని కూడా పాల్గొన్నారు.

## గణేష్ నగర్ డివిజన్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీ పాపయ్య నగర్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు. శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భగవంతుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే ఏం గౌరీష్, సీనియర్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, సిద్దనోల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు, శ్రీ గోకుల్ యాదవ సేవా సమితి,వంశీ కృష్ణ యూత్ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
ప్రజా మలుపు
తెలుగు ప్రజల గళం
PRAJA MALUPU TELUGU DAILY
తెలుగు దినపత్రిక

## ఘనంగా స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



ఖైరతాబాద్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఖైరతాబాద్ బడా గణేష్ మండపంలో ఘనంగా ఈ వేడుకలను జరుపు కోవడం జరిగింది. స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చిత్ర పటానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం టీ. నర్సింగ్ ముదిరాజ్, సాదు సందీప్ ముదిరాజ్, బబ్లు ముదిరాజ్, రాకేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్గీయ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చేసిన సేవలను వివరించారు. అనంతరం పండ్లపంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అలరించిన 'చిన్నికృష్ణులు' భారతీయ విద్యాభవన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కాచిగూడ, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**





భారతీయ సనాతన సంస్కృతీ సంప్రదాయాలకు పండుగలు నిలువుటద్దాలుగా నిలుస్తాయని గోల్నాకలోని భారతీయ విద్యాభవన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగా హన కల్పించే లక్ష్యంతో శుక్రవారం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం బృందావనాన్ని తలపించింది. విద్యార్థులు చిన్ని కృష్ణుడు, అల్లరి కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో సందడి చేశారు. చిన్నారులు తమ చిలిపి చేష్టలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. చిన్నతనం నుంచే పిల్లలకు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రీ విద్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పాపన్నపేట, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**



పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా,ఆధ్యాత్మిక వాతావ రణం లో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో అలంకరించి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా పూజలు నిర్వహించి అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కొట్టే విద్యార్థులు విశేష ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థులు పోటీ పడుతూ ఉట్టి కొట్టారు. చిన్నారుల నృత్యాలు,సాంప్రదాయ ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు నైతిక విలువలను పిల్లలకు చిన్నతనం నుంచే అలవర్చడానికి ఇటువంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం మనకు ధర్మం, సమయస్ఫూర్తి, సోదర భావాన్ని నేర్పుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విటలాక్షప్ప, సుమన్, వీటిలో నిఖిత, కృష్ణ ఉపాధ్యాయులు,జ్యోతి ప్రధాన్,విలాస్,ఆర్గిల్, వసుంధర,ఇందిరా,సుజాత, వనజ,గౌతమి,స్రవంతి, అశ్విని,నిర్మల,సునీత, ప్రియాంక,విజయ,దుర్గ, లావణ్య, శీలా,అనురాధ, పల్లవి,తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధానిని ముంచెత్తిన భారీ వర్షం..

న్యూఢిల్లీ :




ఢిల్లీలో భారీ వర్షాల కారణంగా.. ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నీట మునిగింది. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని తెలిపిన ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు స్టాఫ్. ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీలో పట్టపగలే చిమ్మ చీకట్లు కమ్ముకున్నాయి. దేశరాజధాని ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా వర్షం నీరు చేరుకున్నాయి. భారీ వర్షాల కారణంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో నీరు నిలిచినట్లు సమాచారం. ఢిల్లీలో వర్షాల కారణంగా పల్లపు ప్రాంతాలు, అండర్‌పాస్‌లలో నీరు నిలిచిపోయే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఐఎండీ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలు, ప్రజా రవాణాలో జాప్యం జరగనుందని తెలియజేసింది. ఎయిర్ పోర్టు సిబ్బంది వరద నీరు కట్టడికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా సాయంత్రం రావాల్సిన పలు

# కాంగ్రెస్ పాలనకు నిరసనగా జగద్గిరిగుట్టలో బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో వంటా వార్పు కార్యక్రమం







- **ఆచరణకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో మహిళలు బొంద పెట్టడం ఖాయం : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు**

**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు బిఆర్‌ఎస్ శ్రేణులు చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు చేపట్టిన నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన గ్యారెంటీలను విస్మరించడానికి నిరసిస్తూ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద మహిళా నాయకురాల్లు "వంటా వార్పు" కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ వంట వార్పు కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ లు బిఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొని మహిళలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణి, మోసపూరిత తనాన్ని ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా సాధ్యం కాని హామీలు, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ మహిళలకు ఇచ్చిన గ్యారంటీలను విస్మరించి మహిళా లోకాన్ని మోసం చేసిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని చెప్పి నమ్మించి మహిళలను మోసం చేశారు. మహిళలకు ఇస్తామన్న గ్యారెంటీలను విస్మరించడమే కాక వృద్ధులకు ఇస్తామన్నా 4000/- పెన్షన్, వికలాంగులకు ఇస్తామన్న 6000/- పెన్షన్ ఏమైందని ప్రశ్నించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో మహిళలు బొంద పెట్టడం ఖాయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రీ.. చెత్త పనులు మానుకో

### ప్రాపర్టీ ట్యాక్స్ తో పాటు చెత్త పైసలు వసూలు చేస్తారా?

### స్వచ్ఛ ఆటో కార్మికుల పొట్టకొడితే చూస్తూ ఊరుకోం

### స్వయం ఉపాధి పొందుతున్న వాళ్లను రాంకీకి జీతగాళ్లుగా మారుస్తారా?

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, సెప్టెంబర్ 04 (ప్రజా మలుపు) :**

మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి చెత్త పనులు మానుకోవాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో సమావేశ మయ్యారు. ప్రభుత్వం రాంకీ సంస్థకు చెత్త సేకరణ బాధ్యతలు అప్పగిస్తోందని, ప్రాపర్టీ ట్యాక్స్ లో కలిపి చెత్త పైసలు వసూలు చేస్తే తమ ఉపాధి దెబ్బతింటుందని కార్మికులు వివరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, రాంకీ సంస్థకు లాభం చేయడానికి స్వచ్ఛ ఆటో కార్మికుల పొట్టకొట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పొందుతున్న వారిని రాంకీ సంస్థకు జీతగాళ్లుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమన్నారు. స్వయం ఉపాధి ద్వారా మంచి ఆదాయం పొందుతున్న వారికి నెలకు రూ.16 వేలు మాత్రమే జీతం ఇచ్చేలా రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.

చెత్త పైసలపై ముఖ్యమంత్రి కన్నుపడింది

చెత్త పైసలపై ముఖ్యమంత్రి కన్నుపడిందని కవిత మండిపడ్డారు. హైదరాబాద్ లో 20 వేల ఆటోల ద్వారా 40 వేల మంది స్వచ్ఛ ఆటో కార్మికులు ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారని తెలిపారు. చెత్త సేకరిస్తున్న ఇంటి నుంచి నామామాత్రంగా ఛార్జ్ చేస్తూ ఒక్కో కుటుంబం నెలకు రూ.50 వేల వరకు సంపాందించు కుంటున్నారని అన్నారు. ప్రభుత్వంపై రూపాయి భారం వేయకుండా నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతూ ఉపాధి పొందుతున్న వారిపై ఆదాయంపై ముఖ్యమంత్రి కన్ను పడటం దారుణమన్నారు. రాంకీ సంస్థ కోసం ఇప్పుడు వారి ఉపాధికి ఎసరు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజల నుంచి వారికి డబ్బులు రాకుండా చెత్త ట్యాక్స్ ను ప్రాపర్టీ ట్యాక్స్ లో కలపాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని.. దీని ద్వారా 20 వేల స్వచ్ఛ ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛ కార్మికులను రాంకీకి జీతగాళ్లుగా మార్చి నెలకు రూ.16 వేల జీతం మాత్రం ఇస్తామనడం దారుణమన్నారు. నెలకు రూ.16 వేలతో స్వచ్ఛ ఆటో కార్మికులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. చెత్త సేకరణ కాంట్రాక్టు రాంకీకి ఇచ్చే ప్రయత్నాలు విరమించుకోవాలని, చెత్త సేకరణ యథావిధిగా కార్మికులతోనే చేయించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి ఇంటి ముందు వెయ్యి ఆటోల చెత్త పోస్తాం

స్వచ్ఛ ఆటో కార్మికులకు అన్యాయం చేస్తామంటే తెలంగాణ రక్షణ సేన ఊరుకోదని కవిత హెచ్చరించారు. భయపడితే, బెదిరిస్తే బెదిపోవద్దని కార్మికులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కార్మికులకు అన్యాయం జరగనివ్వనని హామీ ఇచ్చారు. రాంకీకి కాంట్రాక్టు ఇచ్చే ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే సీఎం ఇంటి ముందు వెయ్యి ఆటోల చెత్త పోస్తామని హెచ్చరించారు.

కార్మికులు సైనికులతో సమానం

ప్రభుత్వంతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పొందుతున్న స్వచ్ఛ ఆటో కార్మికులు సైనికులతో సమానమని కవిత అన్నారు. దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు ఎంత గౌరవమిస్తామో నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు అంతే గౌరవమివ్వాలని సూచించారు. స్వచ్ఛ ఆటో కార్మికులకు ప్రభుత్వం రూ.20 లక్షల ఇన్సూరెన్స్ చేయాలన్నారు. రాంకీ సంస్థ నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే ఈ అంశంపై ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్వచ్ఛ ఆటో కార్మికులు పాల్గొన్నారు.




Edited, Printed, Published and owned by **MD.GHOUSE MOHIYUDDIN,** Published at H.No. 21-604/2, Opp: Shiva Temple, Shivalayanagar, Suraram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana State-55, Printed at Anu Printers, Multi Colour Offset & Web Offset Printers, Shed No.4, Plot No. C-15, IDA Uppal, Medchal-Malkajgiri Dist., Telangana State-39, Editor : **MD. Ghouse Mohiyuddin, Cell No. 8790608582, Email:Prajamalupudaily@gmail.com, RNI No. TELTEL/2018/76438,** WebSite : **www.prajamalupu.com**